# APRIL-2018



## జిల్లా రైతులకు ఐసీఏఆర్ డీడీజీ అభినందనలు

**తిరుపతి (పశువైద్య విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే:** హైదరాబాద్‌లో క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న వ్యవసాయ రైతు ఆవిష్కరణల సదస్సులో వినూత్న సాగు పద్ధతులపై చక్కని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన చిత్తూరు జిల్లాకు చెందిన రైతులు చెంగల్‌రెడ్డి, గురుమూర్తిలను భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) డీడీజీ డాక్టర్ ఎ.కె.సింగ్ శనివారం అభినందించారు. చిట్టేచెర్ల మండలానికి చెందిన రైతు చెంగల్‌రెడ్డి ప్లాస్టిక్, ఆర్గానిక్ మల్చింగ్ పద్ధతిలో టామోటా సాగులో నూతన విధానాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గంగవరం మండలం ఏడూరుకు చెందిన రైతు గురుమూర్తి శెట్టి పట్టుగూళ్ళ విడదీయు యంత్రాన్ని ఆవిష్కరించి, దాని తయారీపై ప్రదర్శననిచ్చారు. ఈ ప్రదర్శనలపై సంతోషం వ్యక్తం చేసిన ఎ.కె.సింగ్ చిత్తూరు జిల్లా రైతులను అభినందించారు. తిరుపతి సమీపంలోని రాస్-కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం వినూత్న ఆవిష్కరణల సదస్సుకు రైతులు హైదరాబాదుకు వెళ్లారు. ఈ సందర్భంగా రాస్-కేవీకే చిన్నగొట్టిగల్లు మండలంలోని చిట్టేచెర్ల గ్రామంలో చేపట్టిన జాతీయ వాతావరణ అనుకూలిత వ్యవసాయ పథకం ద్వారా చేపట్టిన కార్యక్రమాలను గురించి తయారు చేసిన సీడీని ఆయన ఆవిష్కరించారు. ఈ సీడీలను జిల్లాలోని రైతులకు అందుబాటులోకి తెస్తున్నట్లు రాస్-కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు.



చిన్నగొట్టిగల్లు రైతు చెంగల్‌రెడ్డిని అభినందిస్తున్న ఐసీఏఆర్ డీడీజీ డాక్టర్ ఎ.కె.సింగ్

## ఫలించిన వేరుశెనగ విత్తన ప్రయోగం

**ఓబులరాజుకండ్రిగ (సత్యవేడు), న్యూస్‌టుడే:** నూతన వంగడాలతో సాగు చేసిన వేరుశెనగ సత్ఫలితాలను ఇచ్చిందని ఆత్మ పీడీ దొరసాని అన్నారు. సత్యవేడు మండలం ఓబులరాజుకండ్రిగలో సాగుచేసిన వేరుశెనగలో టీసీజీఎస్1073 నూతన విత్తనాల సాగు పంటను బుధవారం ఆమెతోపాటు శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుపతి ప్రాంతీయ పరిశోధన క్షేత్రం శాస్త్రవేత్త వాసంతి ఆధ్వర్యంలో జిల్లాలో సత్యవేడు, పాకాల, చిన్నగొట్టిగల్లులలో ప్రయోగాత్మకంగా టీసీజీఎస్1073 విత్తన సాగు చేసినట్లు వివరించారు. చిత్తూరు జిల్లాకు అనుగుణమైన పంటకావడంతో తక్కువ పెట్టుబడులతో అధిక పెటుబుడులు సాధించే దిశగా రైతులకు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. మిగతా వంగడాల కంటే ఎకరాకు 50 నుంచి 55 బస్తాల వరకు పంట దిగుబడి సాధించినట్లు పేర్కొన్నారు. త్వరలో ఈ వంగడాన్ని అధికారికంగా రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. చౌకగా దొరికే నాశిరకపు విత్తనాలను వాడి మోసపోవద్దని, శాస్త్రవేత్తలు సిఫార్సు చేసిన విత్తనాలనే వాడాలని కోరారు. ఇదేరీతిలో రైతులకు ఉపయోగకరంగా మరికొన్ని ప్రయోగాత్మక పంటలు సాగు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రయోగాత్మక పంటను సాగు చేస్తున్న రైతు బీరేంద్రవర్మను అభినందించారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టర్ రాజశేఖర్, కేవీకే శాస్త్రవేత్తలు మనోహర్‌రాజు, రాష్ట్ర ఆత్మకమిటీ సలహా సభ్యుడు నాగేశ్వరరావు, శాస్త్రవేత్తలు నాగమాధురి, కృష్ణానారెడ్డి, శ్రీనివాసులు, ఏడీఏ మల్లికార్జునయ్య, ఏవోలు గౌరి, ఉమా, కళావతి, కోదండం, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



నూతన వంగడాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

## చిట్టేచెర్ల రైతులకు కేంద్ర అధికారుల అభినందనలు



ఫొటో ప్రదర్శనలో రైతులను అభినందిస్తున్న జాతీయ, రాష్ట్ర స్థాయి అధికారులు

**భాకరాపేట :** చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచెర్ల రైతులు పాటిస్తున్న వ్యవసాయ విధానాలను భేషుగ్గా ఉన్నాయని కేంద్ర వ్యవసాయ విస్తరణ విభాగం అధికారి డాక్టర్ ఎ.కె.సింగ్ అభినందించారు. హైదారాబాదులో శనివారం నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో చిట్టేచెర్ల రైతులు రాస్-కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రదర్శన ఏర్పాటుచేశారు. ఇందులో మల్చింగ్ విధానంతో సాగు చేసిన కూరగాయలు, దోస, టమాట, పూలు తదితరాలను ఉంచారు. అంతేగాక పశువుల మేత కోసం అజోల్లో గడ్డితోపాటు తక్కువ నీటితో ఎక్కువ సాగు చేయడం, భూగర్భ జలాల పెంపు తదితరాలపై అనుసరించిన విధానాలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. దీంతో జాతీయ, రాష్ట్ర అధికారులు రైతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాస్-కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాస్, చిట్టేచెర్ల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతులు అప్రమత్తంగా ఉండాలి

**పెనుమూరు:** మామిడి తోటల్లో పిందె రాలడంపై మామిడి రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రీయ కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యానవన శాస్త్రవేత్త పి.ఎస్ సుధాకర్ చెప్పారు. గురువారం పెనుమూరు మండలం సామిరెడ్డిపల్లె పంచాయతీ కార్యాలయంలో మామిడి రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సుధాకర్ మాట్లాడుతూ ఈ ఎడాది వాతావరణ మార్పులతో మామిడి పిందెలు రాలిపోతున్నాయన్నారు. రైతులు ప్లానోఫిక్స్ 0.2 మిల్లీలు, మల్టీ- కె 10 గ్రాముల చొప్పున లీటరు నీటితో కలిపి చెట్లుపై పిచికారి చేసుకోవాలన్నారు. పిందెలు రాలడంపై కేంద్రం ద్వారా మండలంలో ప్రదర్శనా క్షేత్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఎంపిక చేసిన మామిడి రైతులకు ప్లానోఫిక్స్, మల్టీ- కె మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సామిరెడ్డిపల్లె సర్పంచ్ యోగానందచౌదరి, మామిడి రైతులు పాల్గొన్నారు.



రైతులకు మందులు పంపిణీ చేస్తున్న రాష్ట్రీయ కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యానవన శాస్త్రవేత్త పి.ఎస్ సుధాకర్

# సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడి

## సత్ఫలితాలిస్తున్న నూతన వంగడం టీసీజీఎస్ 1073



వేరుశన పంటను పరిశీలిస్తున్న ఆత్మ పీడీ దొరసాని తదితరులు

సత్యవేడు, ఏప్రిల్ 4 : సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా ఆత్మ పీడీ దొరసాని పేర్కొన్నారు. వ్యవసాయ పరిశోధనా మండలి తిరుపతి శాస్త్రవేత్త వాసంతి రూపొందించిన వేరుశనగ నూతన వంగడం టీసీజీఎస్ 1073ను మండలంలోని పీవీపురం గ్రామానికి చెందిన రైతు బీరేంద్ర వర్మ తన పొలంలో సాగుచేసి సత్ఫలితాలను సాధించారు. పది ఎకరాల్లో సాగు చేసిన ఈ పంటను బుధ వారం ఆత్మ, కృషి విజ్ఞాన కేంద్రాల అధికా రులు పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ సేంద్రియ పద్ధతిలో సాగుచేసి భావితరాలకు సారవంతమైన నేలను అందించాలని కోరారు. నూతన వంగడాన్ని సృష్టించిన శాస్త్రవేత్త వాసంతిని, దాంతో సాగు చేసి మంచి ఫలితం సాధించిన రైతు బీరేంద్రవర్మను అభినందించారు. శాస్త్రవేత్త వాసంతి మాట్లాడుతూ తాము రూపొందించిన నూతన వంగడం సత్ఫలితం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. రబీ సీజన్‌లో నీటి ఆధారపు పంటగా దీనిని సాగు చేసుకోవచ్చన్నారు. తూర్పు ప్రాంతాలకు ఈ వంగడం అనుకూలమైందని సూచించారు. కార్యక్రమంలో ఆత్మ రాష్ట్ర కమిటీ సలహా సంఘ సభ్యుడు నాగేశ్వరరాజు, వ్యవసాయ పరిశోధన మండలి అసోసియేట్ డైరెక్టర్ రాజశేఖర్, శాస్త్రవేత్తలు నాగమాధురి, కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, మనోహర్‌రాజు, శ్రీనివాసులు, ఏడీఏలు, ఏవోలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌సాయిలర్ వినియోగంతో వర్షాధార పంటలకు లాభం

**చిట్టేచర్ల(భాకరాపేట), న్యూస్‌టుడే :** సబ్‌సాయిలర్‌ను వినియోగించడం ద్వారా వర్షాధార పంటలకు కరవు పరిస్థితుల్లో సైతం మంచి దిగుబడులు వస్తాయని కేవీకే సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు అన్నారు. శనివారం మండలంలోని చిట్టేచర్లలో నిక్రా పథకం, రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సబ్‌సాయిలర్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్‌సాయిలర్‌తో దున్నటం వల్ల 40 నుంచి 60 సెంటీమీటర్ల లోతైన సాళ్లు ఏర్పడి వర్షా కాలంలో పడే వర్షపు నీరు భూమిలోకి బాగా ఇంకుతుందన్నారు. దీని ద్వారా ఒక్కో సాళ్లను రెండు మీటర్ల దూరంలో ఏర్పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త సుధాకర్, నిక్రా పథక శాస్త్రవేత్త ఆనంద్‌రాజ్, రైతులు పాల్గొన్నారు.




సబ్‌సాయిలర్‌ను ఉపయోగించడంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త శ్రీనివాసులు

# కేబీఎస్‌హెచ్- 53 రకంతో అధిక దిగుబడి




వ్యవసాయక్షేత్రంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

**పుత్తూరు:** హైబ్రిడ్ రకాలకు చెందిన వంగడాలతో అధిక దిగుబడి సాధించవచ్చని తిరుపతికి చెందిన రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. సోమవారం ఆయన మున్సిపల్ పరిధిలోని మరాఠీగేట్ వద్ద రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొద్దుతిరుగుడు పంటలో అధిక దిగుబడి సాధించేందుకు కర్ణాటకకు చెందిన కేబీఎస్‌హెచ్ -53 రకాన్ని పరిశోధనాత్మకంగా పుత్తూరు మండల పరిధిలో రైతులో సాగు చేయించినట్లు చెప్పారు. పువ్వు పరిమాణం ఎక్కువగా ఉండడం, అధిక శాతం గింజ కట్టడం ఈ రకం విత్తనాల ప్రత్యేకతని ఆయన తెలిపారు. గత ఏడాది డిసెంబర్‌లో సాగు చేయగా ప్రస్తుతం పంట కోత దశలో ఉందని వివరించారు. దిగుబడి ఆశాజనకంగా ఉండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. సమావేశంలో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ దివ్య, పుత్తూరు వ్యవసాయాధికారి లక్ష్మీదేవి, ఏఈఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# రైతులకు మోటార్లు, ఫాగర్స్ ఉచితంగా పంపిణీ

భాకరాపేట మార్చి 31 ప్రభాతవార్త

చిన్నగొట్టిగల్లు మండలంలో శనివారం చిట్టేచెర్ల గ్రామంలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం నందు రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శా స్రవేత్తలు ఆధ్వర్యంలో నిక్రా పథకం కింద పాడి రైతులకు వేసవి కాలంలో పశువుల పెంపకంలో తీసుకోవల్సిన జాగ్రతలపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా కెవికె శాస్రవేత్త సుధాకర్ మాట్లాడుతూ వేసవి కాలంలో పశువుల పాకలో ఫాగర్స్‌ను ఏర్పాటు చేసుకోవటం వలన వేసవి కాలంలో ఎండల వల్ల కలిగే వేడిని తగ్గి చల్లబడి పశువుల ఆరోగ్యం నిలకడగా వుంటుందని శాస్రవేత్తలు తెలియజేశారు. దీనిపై ప్రదర్శన క్షేత్రాల నిర్వాహణకు 5 మంది 0.5హెచ్‌పి మోటర్లను మరియు ఫాగర్స్‌ను ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నిక్రాపథక శాస్రవేత్తలు, కెవికె శాస్రవేత్తలు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




# RASS KRISHI VIGYAN KENDRA

RASS – Seva Nilayam, Annamaiah Marg
Tirupati – 517501, Chittoor Dt., A.P.

Applications are invited to the following vacant posts under Scheme of Krishi Vigyan Kendra, Chittoor (NGO) and Positions Co-terminus with the scheme

| S. No. | Post / Discipline | Pay Scale | Qualifications |
|---|---|---|---|
| 1. | Subject Matter Specialist (Agri. Extension) *(One Post)* | Rs. 15600-39100 + RGP Rs.5400/- | Essential: Master's Degree in Agricultural Extension or Equivalent qualifications from a recognized university. Desirable: Two years working experience in a KVK |

For details please log on our website www.kvkchittoor.org
Last date of receipt of application 15 days from the date of advertisement

**Chairman,** Rashtriya Seva Samithi (RASS)
Krishi Vigyan Kendra